# 3

# రాజకీయ ప్రయోజనం కొరకు నిర్ణయములు తీసికొనిన రాజు

## ఇశ్రాయేలు రాజైన యరొబాము

## (1 రాజులు 11:26-14:16)

ఎన్నికలకు ముందు రాజకీయ నాయకులు అన్ని రకాల వాగ్దానాలు చేస్తారు. కొన్ని సార్లు ఇవి రాజకీయ ప్రయోజనం కొరకు మాత్రమే ఆధారపడి ఉన్నట్లు కనిపిస్తాయి. "ఈ సూత్రనియమానికి నీవు అనుకూలమా లేక విరోధమా?" అని అడిగినప్పుడు, వారు ఇరు పక్షాల ఓట్లు లెక్కించి, అప్పుడు ఎవరి పక్షము కానటువంటి విధంగా జవాబిచ్చుటకు ప్రయత్నిస్తారు. అతి తరచుగా, వారి ప్రధాన అక్కర ఎన్నుకోబడుటయే కాని, సరైనది చేయుట కాదు. అలాంటి వైఖరి క్రైస్తవులకు అసహ్యమైనది! ఏది సరైనదో దానికి మనమెప్పుడు అక్కర కలిగి ఉండాలి.

అయినప్పటికి, రాజకీయ లబ్ధికొరకు, దానిపై నిర్ణయాలు తీసుకొను విధానం క్రొత్తది కాదు. దాదాపు ఇది క్రీస్తుకు ముందు వేయి సంవత్సరాలనాడు పుట్టింది, ఇది "యరొబాము" అను రాజు యొక్క అభ్యాసము.[1]

యరొబాము జీవితము చటుక్కున తీసిన ఛాయ చిత్రముల వరుస క్రమములో సమర్పింపబడినది. ప్రతి క్షణ దర్శనం, ఉత్తర రాజ్యపు మొదటి రాజు యొక్క చిత్తరువును విస్తరింపజేయుటకు సహాయ పడుతుంది.

### సామర్థ్యంగల యువకుడు

యరొబాము యొక్క మన మొదటి దృశ్యములో, గొప్ప వాగ్దానముతో ఉన్న యువకుని మనం చూస్తాము. "అయితే యరొబాము అను ఇతడు మహా బలాఢ్యుడై యుండగా యౌవ్వనుడగు ఇతడు పని యందు శ్రద్ధగలవాడని సొలొమోను తెలుసుకొని, యోసేపు సంతతివారు చేయవలసిన భారమైన పని మీద అతనిని అధికారిగా నిర్ణయించెను" (1 రాజులు 11:28).

వాస్తవానికి, యరొబాము, ఉత్తర రాజ్యముపై మొదటి రాజుగా దేవుని చేత ఎన్నుకొనబడు సామర్థ్యంగలవాడు. షిలోనీయుడైన ప్రవక్తయైన అహీయా, ఇశ్రాయేలు పండ్రెండు గోత్రాలలో పది గోత్రాలను అతను పరిపాలిస్తాడని ప్రవసించాడు (1 రాజులు 11:29-36). అప్పుడు అహీయా యరొబాముకు దేవుని వాగ్దానాన్ని తిరిగి చెప్పాడు:

> "నేను నిన్ను అంగీకరించినందున నీ కోరిక యంతటి చొప్పున నీవు ఏలుబడి చేయుచు ఇశ్రాయేలు వారి మీద రాజువై యుందువు. నేను నీకు ఆజ్ఞాపించిన దంతయు నీవు విని, నా మార్గముల ననుసరించి నడుచుచు, నా దృష్టికి అనుకూలమైన దానిని జరిగించుచు

> నా సేవకుడైన దావీదు చేసినట్లు నా కట్టడలను నా ఆజ్ఞలను గైకొనిన యెడల, నేను నీకు తోడుగా ఉండి దావీదు కుటుంబమును శాశ్వతముగా నేను స్థిరపరచినట్లు నిన్నును స్థిరపరచి ఇశ్రాయేలు వారిని నీకు అప్పగించెదను" (1 రాజులు 11:37, 38).

యరొబాముతో చేయబడిన వాగ్దానము ఇది: అతడు దేవుని అనుసరిస్తే, అతని రాజరికం కొనసాగుతుంది; తన కుటుంబములోనే కిరీటం నిలిచి ఉంటుంది. దేవుడు ఇంతకుముందు రాజైన దావీదుతో చేసిన దాదాపు అదే వాగ్దానం అతనితో చేశాడు. ఉత్తర రాజ్యములో పొడవైన రాజుల క్రమములో యరొబాము మొదటి వాడయ్యే అవకాశం వచ్చింది.

### బాధింపబడిన శరణార్థి

అతని జీవితములో రెండవ దృష్యము అప్పుడు పాపము చేసిన వారందరికంటే అధిక పాపము చేసినవాడుగా యరొబామును చూపిస్తుంది. 1 రాజులు 11:26 "యరొబాము సహా రాజు మీదికి లేచెను ... ఇతడు ... నెబాతు కుమారుడు" అని చెప్పినప్పటికి, ఇశ్రాయేలీయుల పది గోత్రములను నీవు పరిపాలిస్తావు అని అహీయా చెప్పిన తరువాత మాత్రమే యరొబాము తిరుగబడినట్లు స్పష్టమవుతుంది. ఆ అధ్యాయంలో తరువాత, అహీయా చేసినది సొలొమోనుకు తెలియవచ్చినప్పుడు, అతడు "... యరొబామును చంపజూడగా యరొబాము లేచి ఐగుప్తు దేశమునకు పారిపోయి ఐగుప్తు రాజైన షిషకు నొద్ద చేరి సొలొమోను మరణమగు వరకు ఐగుప్తులోనే ఉండెను" (1 రాజులు 11:40). యరొబాము తన సింహాసనానికి ఒక బెదరింపని సొలొమోను చూచాడు, అందుకనే అతనిని చంపజూచాడు. ఐగుప్తులో ఆశ్రయం పొందుట ద్వారా యరొబాము తప్పించుకొన్నాడు.

### ఉత్తర గోత్రాలకు నాయకుడు

యరొబాము యొక్క మూడవ దృశ్యములో, మనము ఉత్తర గోత్రాల నుండి పంపబడిన నాయకుడిగా రెహబాముతో పోరాడుటలో అతడు భాగస్థుడైనట్లు చూస్తాము (1 రాజులు 12:2, 3, 12). ప్రజలు తమ భారమును తగ్గించమను కోర్కెను తిరస్కరించు నిర్ణయము రెహబాము తీసుకొన్న ఫలితంగా, ఉత్తర గోత్రాలు తిరుగుబాటు చేసి యరొబామును రాజుగా చేసుకొన్నారు (1 రాజులు 12:20).

### నిపుణతగల రాజనీతిజ్ఞుడు, అయితే అవిశ్వాసియైన రాజు

తరువాత, యరొబామును సూక్ష్మ బుద్ధిగల రాజనీతిజ్ఞుడుగా, ఇంకా విశ్వాస భ్రష్టుడైన మత నాయకుడుగా మనం చూస్తాము:

> తరువాత యరొబాము ఎఫ్రాయిము మన్యమందు షెకెమను[2] పట్టణము కట్టించి అచ్చట కాపురముండి అచ్చటనుండి బయలుదేరి పెనుయేలును కట్టించెను–ఈ జనులు యరూషలేమందున్న యెహోవా మందిరమందు బలులు అర్పించుటకు ఎక్కి పోవుచుండిన యెడల ఈ జనుల హృదయము యూదా రాజైన రెహబాము అను తమ యజమానుని తట్టు తిరుగును; అప్పుడు వారు నన్ను చంపి యూదా రాజైన రెహబాము నొద్ద మరల చెరుదురు; రాజ్యము మరల దావీదు సంతతివారిదగును అని యరొబాము తన హృదయమందు తలంచి, ఆలోచనచేసి రెండు బంగారపు దూడలు చేయించి, జనులను పిలిచి–యరూషలేమునకు

> పోవుటకు మీకు బహు కష్టము; ఇశ్రాయేలువారులారా, ఐగుప్తుదేశములో నుండి మిమ్మును రప్పించిన మీ దేవుడు ఇవే అని చెప్పి, ఒకటి బేతేలునందును, ఒకటి దానునందును ఉంచెను. దాను వరకు ఈ రెండింటిలో ఒక దానిని జనులు పూజించుట వలన రాజు చేసిన కార్యము పాపమునకు కారణమాయెను. మరియు అతడు ఉన్నత స్థలములను కట్టించి మందిరముగా ఏర్పరచి, లేవీయులు కాని సాధారణమైన వారితో కొందరిని యాజకులుగా నియమించెను. మరియు యరొబాము యూదా దేశమందు జరుగు ఉత్సవమువంటి ఉత్సవమును ఎనిమిదవ మాసము పదునైదవ దినము జరుప నిర్ణయించి, బలిపీఠముమీద బలులు అర్పించుచు వచ్చెను. ఈ ప్రకారము బేతేలునందును తాను చేయించిన దూడలకు బలులు అర్పించుచుండెను. మరియు తాను చేయించిన యున్నతమైన స్థలమునకు యాజకులను బేతేలునందుంచెను. ఈ ప్రకారము అతడు యోచించిన దానిని బట్టి ఎనిమిదవ మాసము పదునైదవ దినమందు బేతేలులో తాను చేయించిన బలిపీఠము మీద బలులు అర్పించుచు వచ్చెను; మరియు ఇశ్రాయేలు వారికి ఒక ఉత్సవమును నిర్ణయించి ధూపము వేయుటకై తానే బలిపీఠము ఎక్కెను (1 రాజులు 12:25–33).

అతని ప్రణాళిక ఒక ప్రక్క నుండి చూస్తే, తెలివి కలిగినది. ఉత్తర రాజ్యముపై విజయవంతమైన రాజుగా సేవచేయుటకు, తన ప్రజల యొక్క రాజభక్తి అతనికవసరం. అయినప్పటికిని, సొలొమోను దేవాలయం కట్టినప్పటినుండి, ఉత్తరగోత్రపు ప్రజలు, యెరూషలేములో ఆరాధించుటకు అనేక సంవత్సరాలు దక్షిణానికి ప్రయాణం చేసారు – దేవుడు ఆజ్ఞాపించినట్లు మాత్రమే. వారు దానిని కొనసాగించినట్లయితే, వారి రాజభక్తి మంచిగా విభాగింపబడవచ్చునని యరొబామునకు తెలుసు. వాస్తవానికి, వారు దక్షిణ రాజ్యముతో తిరిగి కలుసుకొని, రెహబామును వారి రాజుగా గుర్తించే ప్రమాదం ఉందని అతను గ్రహించాడు. ఆ సాధ్యతను అతడెలా నివారించగలడు? తన ప్రజలు ఉత్తర రాజ్యములోనే ఆరాధించునట్లు పవిత్ర స్థలాలు స్థాపించాలన్న ఆలోచన అతనికి వచ్చింది – రాజ్యంలో దక్షిణ భాగంలో ఉన్న బేతేలులో గాని లేక ఉత్తర భాగంలో ఉన్న దానులో గాని ఏర్పాటు చేయాలన్న ఆలోచన వచ్చింది. కాబట్టి, ప్రజలు ఆరాధించుటకు యెరూషలేమునకు ప్రయాణించవలసిన అవసరము లేదు, మరియు యరొబాము వారి రాజభక్తిని అలాగే ఉంచగలడు. ఇది వాస్తవంగా, రాజకీయ దృక్పథం నుండి చూస్తే కుయుక్తితో కూడిన పని.

అయితే, ఇక్కడొక సమస్య ఉంది: అతని గురిని నెరవేర్చుటకు, యరొబాము ఆరాధించుటను గూర్చిన దేవుని ఆజ్ఞలను తిరస్కరించాడు. సరిగ్గా అతని ప్రణాళికలో తప్పేమిటి?

(1) *తప్పు దేవత(లు), తప్పు ఆరాధనా మూర్తి.* యరొబాము, పది ఆజ్ఞలలో మొదటి దానిని, రెండవదానిని ఇశ్రాయేలీయులు మీరుటకు కారణమయ్యాడు. ఒక నిజ దేవుని గాకుండ ఇతర దేవతలను ఆరాధించుటకు అతడు వారిని బలపరచాడు.

(2) *తప్పయిన ఆరాధన స్థలము.* యరొబాము, తప్పు స్థలములలో ఆరాధించునట్లు ప్రజలను నడిపించాడు. దేవుడు తాను ఆరాధింపబడుటకు ఆరాధన స్థలముగా యెరూషలేము దేవాలయమును నియమించాడు. దాను, బేతేలునందు ఆరాధించుట ఎప్పటికీ అంగీకార యోగ్యం కాదు.

(3) *ఆరాధన నడిపించే తప్పు నాయకులు.* ఆరాధనలో నడిపించుటకు యరొబాము తప్పు మనుష్యులను నియమించాడు. ఆరాధనను నడిపించుటకు కేవలం లేవియ

యాజకత్వమునకు అధికారమియ్యబడినది,[3] కాని యరొబాము, ఉత్తర పవిత్ర స్థలాలలో ఆరాధనను నడిపించుటకు దాను బేతేలులో ఇతరులను నియమించాడు.

(4) *ఆరాధనకు తప్పు సమయాలు.* ఇశ్రాయేలీయులు తప్పు సమయములో ఆరాధించుటకు కారణమయ్యాడు. పండుగా ఆచరించుటకు యరొబాము ప్రకటించిన సమయము "తన సొంత హృదయములో కల్పించుకొన్న సమయము, అది దేవుడు ఆజ్ఞాపించిన పండుగ సమయం కాదు.

ఇంకో రకంగా, *రాజకీయ ఆవశ్యకత వలన, యరొబాము తన దేవునిని, తన దేవుని మతాన్ని విడటిపెట్టాడు.* దేవుడతనిని నిందించుటలో ఆశ్చర్యమేమి లేదు!

## ప్రవక్త ద్వారా గద్దించబడిన విగ్రహారాధికుడు

తరువాత, యరొబాము యొక్క బలిపీఠాలు నిందింపబడినట్లు మనం తెలుసుకొంటాము. యూదా నుండి వచ్చిన "దైవజనుడొకడు," రాజైన యోషియా (మూడు వందల సంవత్సరములకు తరువాత పరిపాలనకు రాబోవు వాడు). యరొబాము బలిపీఠములను, వాటిమీద సేవ చేయు యాజకులను నాశనం చేస్తాడని చెబుతూ, రాజును అతని బలిపీఠములను తిరస్కరించాడు. ఆ సంఘటన సమయములో యరొబాము చేయి తిరిగి ఎప్పటివలె బాగయింది (1 రాజులు 13:1–6). తను ఎదిరించబడినప్పటికి, "యరొబాము తన దుష్ట మార్గాలనుండి తిరుగలేదు," కాబట్టి దేవుడు, యరొబాము సంతతివారిని "భూమిమీద నుండి తుడిచివేసి నాశనం చేయుటకు" నిశ్చయించుకొన్నాడు (1 రాజులు 13:33, 34).

## తన రాజ్యమును కోల్పోబోతున్న రాజు

యరొబామును గూర్చిన మన ఆరవ దృశ్యములో, అతడు తన రాజ్యమును కోల్పోతాడని చెప్పబడినది. ప్రవక్తయైన అహీయా, యరొబాము యొక్క వంశావళి అంతాన్ని, తద్వారా సంభవించు ఉత్తర రాజ్యపు పతనాన్ని గూర్చి ప్రకటించాడు. యరొబాము భార్య తమ కుమారుని జబ్బు నయమవుతుందో లేదో తెలుసుకొనుటకు మారు వేషములో అహీయా యొద్దకు వచ్చినప్పుడు అతనామెకు కఠినమైన సందేశమును ఇచ్చాడు (1 రాజులు 14:1–4). యరొబాము కొరకు పంపబడిన ఈ సందేశము, అతని పాపముల నిమిత్తము అతని కుటుంబము నాశనము చేయబడి, ఇశ్రాయేలీయులు జయింపబడి చెరలోనికి తీసుకొని పోబడతారనునది. ఆతనికలా చెప్పాలి,

> "... ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా ఈ ప్రకారము సెలవిచ్చుచున్నాడు నేను నిన్ను జనులలో నుండి తీసి హెచ్చింపజేసి, ఇశ్రాయేలువారును నా జనులుమీద నిన్ను అధికారిగా నియమించి దావీదు సంతతివారి యొద్దనుండి రాజ్యమును తీసి నీకిచ్చియుండినను, నా ఆజ్ఞలు గైకొని మనఃపూర్తిగా నన్ను అనుసరించి నా దృష్టికి ఏది అనుకూలమో దాని మాత్రమే చేసిన నా సేవకుడైన దావీదు చేసినట్టు నీవు చేయక నీ కంటే ముందుగా ఉండిన వారందరి కంటెను అధికముగా కీడు చేసియున్నావు; నన్ను బొత్తిగా విసర్జించి ఇతర దేవతలను పోత విగ్రహములను పెట్టుకొని నాకు కోపము పుట్టించి యున్నావు. కాబట్టి యరొబాము సంతతివారిమీదికి నేను కీడు రప్పించుచు, ఇశ్రాయేలు వారిలో అల్పులుగాని ఘనులుగాని లేకుండ మగవారినందరిని యరొబాము వశమునుండి నిర్మూలము చేసి, పెంట అంతయు పోవునట్లుగా ఒకడు అవతలికి దానిని ఊడ్చి వేసినట్లు యరొబాము సంతతిలో శేషించిన

వారిని నేను ఊడ్చి వేయుదును. పట్టణమందు యరొబాము సంబంధులలో మరణగువారిని కుక్కలు తినును; బయట భూమిలో మరణమగువారిని ఆకాశపక్షులు తినును; యెహోవా మాట ఇచ్చియున్నాడు ... ఇదియు గాక యెహోవా తన నిమిత్తము ఒకని ఇశ్రాయేలు వారి మీద రాజుగా నియమింపబోవుచున్నాడు, ఆ దినముననే అతడు యరొబాము సంతతి వారిని నిర్మూలము చేయును కొద్ది కాలములోనే ఆయన అతని నియమింపబోవును.

"ఇశ్రాయేలు వారిని మొత్తి, ఒకడు వేరును పెల్లగించినట్లు వారి పితరులకు తాను ఇచ్చిన ఈ మంచి దేశములో నుండి వారిని పెల్లగించి వారిని యూఫ్రటీసు నది అవతలకు చెదరగొట్టును. మరియు తానే పాపము చేసి ఇశ్రాయేలువారు పాపము చేయుటకై కారకుడైన యరొబాము పాపములను బట్టి ఆయన ఇశ్రాయేలు వారిని అప్పగింప బోవుచున్నాడు" (1 రాజులు 14:7–16).

ఈ ప్రవచానాలు సంభవించాయి. మొదట, యరొబాము కుటుంబము బలత్కారముగా కొట్టివేయబడినది. యరొబాము మరణించిన తరువాత అతని కుమారుడు నాదాబు రెండు సంవత్సరములు పరిపాలించాడు కాని అతని అపహర్తయై బయేషా ద్వారా చంపబడ్డాడు. తరువాత బయేషా యరొబాము వారసుల నందరిని చంపివేశాడు (1 రాజులు 15:25–30).

చిట్టి చివరకు, ఇశ్రాయేలు మొత్తం నాశనం చేయబడినది. ప్రవక్త యొక్క ప్రవచనం సుమారు రెండు వందల సంవత్సరములు తరువాత క్రీ.పూ. 722లో, అష్షూరీయులు ఇశ్రాయేలీయులను నాశనం చేసి అక్కడ స్థిరనివాసులుగా ఉండుటకు చెరలోనికి తీసుకొని వెళ్లినప్పుడు (2 రాజులు 17:1–18) నెరవేర్చబడింది.

యెరొబాము పాపము ఉత్తర రాజ్య నాశనమునకు దారి తీసింది. యెరొబాము తరువాత అధిక సంఖ్యాకులైన ఉత్తర రాజులు యెరొబాము దుష్ట మార్గములలో నడిచినట్లు వర్ణించబడ్డారు:

అతడు (నాదాబు) యెహోవా దృష్టికి కీడుచేసి తన తండ్రి నడచిన మార్గమందు నడచి, అతడు దేని చేత ఇశ్రాయేలువారు పాపము చేయుటకై కారకుడాయనో ఆ పాపమును అనుసరించి ప్రవర్తించెను (1 రాజులు 15:26).

ఇతడు (బయేషా) యెహోవా దృష్టికి కీడు చేసి యరొబాము దేనిచేత ఇశ్రాయేలు వారి పాపము చేయుటకు కారకుడాయెనో దానంతటిని అనుసరించి ప్రవర్తించెను (1 రాజులు 15:34).

అతడు (ఒమ్రీ) నెబాతు కుమారుడైన యరొబాము దేనిచేత ఇశ్రాయేలు వారు పాపము చేయుటకు కారకుడై ... (1 రాజులు 16:26).

వాస్తవానికి, ఈ ముగ్గురు రాజులను కలిపి, ఇశ్రాయేలులో పంద్రెండు మంది రాజులు, "వారు యరొబాము మార్గములలో నడచుటవలన" 1, 2 రాజులలో నిందింపబడ్డారు.[4] ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు ఎందుకు నాశనం చేయబడినదో కారణాలు సంక్షేపించుటకు 2 రాజుల గ్రంథకర్త యరొబాము పాపములను నిందించాడు:

ఈ యరొబాము ఇశ్రాయేలువారు యెహోవాను అనుసరింపకుండ ఆయన మీద వారిని తిరుగబడచేసి, వారు ఘోర పాపము చేయుటకు కారకుడాయెను. ఇశ్రాయేలువారు యరొబాము చేసిన పాపములో దేనిని విడువక వాటిననుసరించుచు వచ్చిరి గనుక తన

సేవకులైన ప్రవక్తల ద్వారా యెహోవా సెలవిచ్చిన మాట చొప్పున, ఆయన ఇశ్రాయేలు వారిని తన సముఖములో నుండి వెళ్ళగొట్టెను. ఆ హేతువు చేత వారు తమ స్వదేశములో నుండి అష్షూరు దేశములోనికి చెరగొని పోబడిరి, నేటివరకు వారచ్చట ఉన్నారు” (17:21బి–23).

యరొబాముకు పేరు ప్రఖ్యాతులు అధికంగా ఉన్నాయి! యరొబాము నడిపింపును అనుసరించారని పండ్రెండు మంది రాజులు చెప్పబడ్డారు! ఉత్తర రాజ్యపు రాజులలో ఈయన దాదాపు కచ్చితంగా బహు ప్రసిద్ధి (లేక అప్రసిద్ధి) చెందిన రాజు.

## మన కొరకు పాఠాలు

*“వాగ్దానముతో కూడిన ప్రారంభము తప్పని సరిగా సంతోషకరమైన ముగింపునకు నడిపించదు.”* యరొబాము తన పరిపాలన ప్రారంభములో గొప్ప వాగ్దానము చూపించాడు. ప్రవక్త ద్వారా దేవుడు అతనితో మాట్లాడినప్పుడు, అతడు రాజుగా సేవచేయుటకు అద్భుతమైన దర్శనం అతనికుంది, ఆలాగే తన రాజ్యముపై తన కుమారులు, మనుమలు నిరంతరంగ పరిపాలిస్తారని అతనికి తెలుసు. అయినప్పటికి, అతని చర్య అతని భవిష్యత్తును నాశనం చేసింది. ఈనాడు కూడ అలాగే జరుగవచ్చును: ఒక ఆటగాడు తన గొప్ప శక్తిని ఎప్పుడూ కలిగి ఉండలేడు, హైస్కూలులో గొప్ప సామర్థ్యము చూపించు తెలివిగల విద్యార్థి తరువాత మత్తుమందులకు అలవాటు పడవచ్చు లేక నేరస్థుడుగా మారవచ్చును, గొప్ప నిరీక్షణతో ప్రారంభమయిన వివాహం విడాకులుతో ముగియవచ్చును. ముఖ్యంగా, క్రైస్తవులు నూతనముగా జన్మించుట ద్వారా, దేవుని పిల్లలగుటవలన, మరియు పరలోక నిరీక్షణ పొందుటవలన గొప్ప ప్రారంభం ఉన్నట్లు మనం గుర్తుంచుకోవాలి! క్రీస్తు అనుచరులముగా మనకు గొప్ప అవకాశాలు వున్నాయి. మనం మన అవకాశాలను వ్యర్థము చేసుకొని దారి ప్రక్కన పడి ఉండకుండునట్లు జాగ్రత్త పడాలి (హెబ్రీయులకు 3:12, 13; 4:11 చూడుము).

*“రాజకీయ ప్రయోజనం కోసరం మాత్రమే నిర్ణయాలు ఆధారపడి ఉండకూడదు.”* రాజకీయ నాయకులు, జాతికేది ప్రయోజనమో అనే దానికంటే, ఎక్కువ ఓట్లు ఎలాగెలువవచ్చు అనే దానిపై నిర్ణయాలు తీసుకొనుటను మనం విమర్శిస్తాము. అయినప్పటికి, ఇలాంటిప్రవర్తన విషయములో దోషులమై ఉంటాం. ఏదో ప్రయోజనం కొసరం అబద్ధం చెప్పడం లేక “సత్యమంతటిని” చెప్పక పోవటం, అదే విధంగా నటించుటయే అవుతుంది. “గుంపులో కలిసిపోతున్న” యువకులు, పలుకుబడి కొరకు పాపకార్యాలలో నిమగ్నమైనవారు, యరొబాము అడుగు జాడలు నడుపు నాశనానికి దారి తీస్తాయని మనం గుర్తుంచుకోవాలి!

*“చిన్న పాపాలు దీర్ఘమైన పరిణామాలు కలిగి ఉంటాయి.”* యరొబాము “పాపము చిన్నదేమి కాదు,” కాని ఆరాధనలో అతను చేసిన మార్పులు అతనికి చిన్న విషయంగా అనిపించి ఉండవచ్చును. ఆ “చిన్న విషయం” అనేది ఎంత భయంకరమైన ఫలితం కలిగి ఉంది! యరొబాము పాప ఫలితాము రెండు వందల సంవత్సరాలకన్న ఎక్కువ సమయం వెంటాడి చివరకు రాజ్య పతనానికి దారి తీసింది. ఈనాడు మన “చిన్న పాపము” భవిష్యత్తులో

గొప్ప ఫలితాలు కలిగి ఉంటుందని మరువకూడదు. ఒక అందమైన యువకుడు భవిష్యత్తు వాగ్దానముతో, తన స్నేహితుని ఇంటికి ప్రయాణమైనట్లు ఊహించుదాము. విందులో అతని స్నేహితులలో ఒకడు, "కొద్దిగా త్రాగు" అని అడిగాడు. అతడు తన స్నేహితుని సలహా ప్రకారం ఈ ఒక్క సారికి పరువాలేదులే అని నిర్ణయించుకొన్నాడు. అతడు త్రాగుడు, ఒక పెగ్గు మరొక దానికి నడిపిస్తుంది. చివరికతను విందు అయిన తరువాత ఇంటికి ప్రయాణమయ్యాడు. తను క్షేమంగా కారు నడుపుటకు తగినంత కంటే ఎక్కువ త్రాగినట్లు గమనించలేదు. మార్గమధ్యములో తన కారు ఒకరి మరణానికి కారణమయింది. ఆ వ్యక్తి జీవితం శాశ్వతం నాశనమయింది, మరియు అతని కుటుంబ సభ్యుల జీవితాలు శాశ్వతంగా మార్చబడ్డాయి. యువకుడు జైలుకువెళ్లాడు మరియు తన కుటుంబ సభ్యులు సంవత్సరాల తరబడి బాధపడవలసి వచ్చినది. ఎందుకు? ఒక పెగ్గు త్రాగినందుకు ఒక "చిన్న" సంగతి, అప్పటినుండి అతని జీవితాన్ని మరియు ఇతరుల జీవితాలను నాశనం చేసింది! చిన్న పాపాలు దీర్ఘమైన పరిణామాలు కలిగి ఉంటాయి.

*పేరు ప్రఖ్యాతుల కొరకైన కోరిక అపాయకరమైనది!* మనలో చాల మందిమి కీర్తిని కోరుకొంటాము. రాజుగా, యరొబామునకు గొప్ప పేరు ప్రభావము ఉన్నాయి కాని అ తనికిలాంటి చెడు కీర్తి కావాలని ఎవరు కోరుకొంటారు? చెడు కార్యాలకు పేరు ప్రఖ్యాతులు కలిగి ఉండటం మంచిది కాదని మనం గుర్తుంచుకోవాలి!

రాజకీయ ప్రయోజనం కొరకు పాపం చేసి, రాజ్యాన్ని నాశనం చేసిన యరొబామును మనం మరచిపోకూడదు. సరియైన విషయాలపై కాక రాజకీయ ప్రయోజనముపై వారి నిర్ణయాలు ఆధారపడి ఉన్న వారిని గూర్చి మనం ఆలోచించినప్పుడు, పోంతు పిలాతు మన మనస్సు లోనికి వస్తాడు. యేసు ఆయన ఎదుట పరిక్షింపబడినప్పుడు, యేసు నిర్దోషియని పిలాతుకు తెలుసు. యేసును విడుదల చేయటం సరైన సంగతని అతనికి తెలుసు. అయినప్పటికి, యేసును విడుదల చేస్తే యూదులు తిరుగుబాటు చేస్తారని మరియు తన పై అధికారులవలన కఠినమైన సమస్య ఉత్పన్నమవుతుందని కూడ అతనికి తెలుసు. కాబట్టి, పిలాతు వారి ముందు తన చేతులను కడుగుకొని రాజకీయ ప్రయోజనపు నిర్ణయం తీసుకొని, యేసును సిలువ వేయుటకు వారికి అప్పగించాడు. అతడు నేను చతురతగలవాడను, ప్రజలను తృప్తిపరిచాను, పై అధికారుల కోపాన్ని తప్పించుకొన్నాను అనుకొన్నాడు మరియు నిర్దోషి మరణం పట్ల తన మనసాక్షి ఉపశమనం కలిగించుకోన్నాననుకోన్నాడు. అతని దోషం స్పష్టంగా ఉందని మనకు బాగా తెలుసు. చెడిపోయిన రాజకీయ నాయకుడు, రాజకీయ ప్రయోజనం కొరకు చేసిన క్రీయ ఫలితమే యేసు మరణము.

మనము చేసిన దీర్ఘ ఫలితాలనిచ్చు పాపాలు చెరుపబడవు. ఆ పాపాలకు భూసంబంధమైన ఫలితాలను మనం ఎదుర్కోవాలి. అయినప్పటికి, ఆధ్యాత్మిక ఫలితాలు మనం తప్పించుకోవచ్చును! క్రీస్తు రక్తము ద్వారా మనం క్షమింపబడవచ్చును! సువార్త సందేశానికి మనం విశ్వాసం మరియు విధేయతతో ప్రతిస్పందించినప్పుడు, మన దోషము కడిగివేయబడి మనము నూతన అనుభవాన్ని ప్రారంభిస్తాము! మన గత పాపాలు, తప్పిదాలు మన భవిష్యత్ అవకాశాలను నాశనం చేయవలసిన అవసరం లేదు.

---

సూచనలు

[1]యరొబాము, ఉత్తర రాజ్యంలో ఇశ్రాయేలీయుల మొదటి రాజు, విభజింపబడిన రాజ్యము యొక్క యుగములో క్రీ.పూ. సుమారు 930–909 మధ్య పరిపాలించాడు. [2]ఈ వచనములో "కట్టుట" (built) అని తర్జుమా చేయబడిన మాట "నిర్మించుట" (built up) లేక "కట్టబడుట" (fortified) (see the NIV). యరొబాము షెకెమును, పెనూయేలును పట్టణములను కట్టి గోడలతో మూసివేశాడు. [3]యరొబాము తప్పు ఆరాధనతో లేవియ యాజకత్వమునకు ఏ సంబంధం లేదు పైగా దానిని వారు తిరస్కరించారు, కనుక వారు ఇతర విశ్వాసులతో కలిసి దక్షిణానికి వలసవెళ్లారు (2 దినవృత్తాంతములు 11:13–17). (R. D. Patterson and Hermann J. Austel, "1, 2 Kings," in *The Expositor's Bible Commentary*, vol. 4, *1 Kings-Job* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988], 188.) [4]యరొబాము మార్గములలో నడిచారని చెప్పబడిన ఇతర తొమ్మిది నుండి రాజులు, ఆహాబు, యెహోరాము, యెహు, యెహోయాహాజు, యెహోయాషు (యోవాషు), యరొబాము, జకర్యా, పెకహ్యా మరియు పెకహు 1 రాజులు 16:30, 31; 2 రాజులు 3:1–3; 10:29, 31; 13:1, 2, 6; 13:10, 11; 14:23, 24; 15:8, 9; 15:23, 24; 15:27, 28 చూడుము.